క్లుప్తంగా

కేంద్రానిది అబద్ధపు ప్రచారం



ఖలీల్‌వాడి: దేశంలో 24కోట్ల 86లక్షల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని కేంద్ర ప్రభుత్వం నీతి అయోగ్ ద్వారా చెప్పించడం అబద్ధపు ప్రచారాలకు ప్రతీక అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ పేర్కొన్నారు. నగరంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో గురువారం సీపీఐ నిజామాబాద్ పార్లమెంటరీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా ఏఐటీయూసీ మాజీ నాయకుడు గడ్డం వెంకటరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పద్మ మాట్లాడుతూ.. కేంద్ర పాలకులు ఎన్నికల్లో గెలవడానికి హిందూ మతాన్ని రాజకీయంగా వాడుకోవటానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. నాయకులు సుధాకర్, భూమయ్య, మురళీధర్‌రెడ్డి, ఓమయ్య, రాజన్న, రాజేశ్వర్, సాయిలు, రాజిరెడ్డి, స్వరూపరాణి, రాందాస్, విశ్వేశ్వర్, మహేష్ ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని నాగారం సంఘీబెట్ మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో 2024–25 సంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డి. రాజశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యాసంవత్సరానికి ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో 40 సీట్లు, 5వ తరగతిలో 80 సీట్లు ఖాళీలు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే 6,7 తరగతుల్లో మిగిలిన సీట్లను భర్తీ చేయడానికి దరఖాస్తు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఫిబ్రవరి 6లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 73311 70811, 99481 85717ను సంప్రదించాలని సూచించారు.

బీసీ కుల గణన చేపట్టాలి



ఖలీల్‌వాడి: కాంగ్రెస్ పార్టీ బీసీ కులాల జనగణన చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం వెంటనే సర్వేను సన్నాహాలను ప్రారంభించాలని బహుజన లెఫ్ట్ పార్టీ(బీఎల్పీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ కోరారు. నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో గురువారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. తాను బీసీ అని చెప్పుకొనే ప్రధాని మోదీ, బీసీ కులాల జనగణన విషయంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కులాల జనగణన చేపట్టాలన్నారు. నాయకులు సిద్ధిరాములు, నక్కల లత, దండు జ్యోతి, మధు, అశోక్ గౌడ్, సయ్యద్ జగదీష్, బాల్‌రాజ్, అజయ్, రాజు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి



సిరికొండ: మండలంలోని మైలారం గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి, స్థానిక కాంగ్రెస్ నాయకులు విన్నవించారు. ఎమ్మెల్యేను వారు గురువారం కలిసి సమస్యలను వివరించారు. గ్రామం నుంచి చీమన్‌పల్లి వైపు వెళ్లే దారిలో వాగుపై వంతెన, దొండ్ల వాగుపై వంతెన, ఇతర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. నాయకులు బంగ్లా నర్సారెడ్డి, ప్రసాద్ రెడ్డి, రామిరెడ్డి, దేవేందర్, విష్ణు, శ్రీనివాస్, సంపత్, చిన్నరెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన వాలీబాల్ పోటీలు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని మంచిప్పలో జై భారత్ యూత్ అధ్యక్షుడు నవీన్ సాయిరాం ఆధ్వర్యంలో జరిగిన వాలీబాల్ పోటీలు గురువారం ముగిశాయి. ఈసందర్భంగా విజేత జట్లకు దాతి వైద్యనిపుణు బర్కిలీ(?) గంగాధర్ బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వామి వివేకానంద మాటలను ప్రతియువకుడు స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ఉన్నత ఆశయాల కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉపసర్పంచ్ జగదీష్, యాదవ్, మాజీ ఎంపీటీసీ వెంకట్రాములు నవీన్, బీజేపీ అధ్యక్షుడు గోపూరు నరేష్‌రెడ్డి, పీఈటీ దేవేందర్, దర్పాస్తు నవీన్, గంగాప్రసాద్, గౌతమ్, శ్రీకాంత్, క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

- నిజామాబాద్ నగరంలో నిత్యం మున్సిపల్ కమిషనర్ తనిఖీ
- అధికారులతో సమీక్షలు, సమావేశాలు



మున్సిపల్ కార్యాలయంలో అధికారుల సమావేశం



నగరంలోని 21వ డివిజన్‌లో పరిశీలన చేస్తున్న మున్సిపల్ కమిషనర్ మంద మకరందు

నిజామాబాద్‌నాగారం: నగరంలో అస్తవ్యస్తంగా మారిన పారిశుధ్యంపై మున్సిపల్ కమిషనర్ మంద మకరందు ప్రత్యేక దృష్టిసారించారు. ప్రతినిత్యం ఒక్కో డివిజన్‌లో పర్యటిస్తూ, తనిఖీలు నిర్వహిస్తున్నారు. దీంతోపాటు అధికారులతో సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తూ, ఏం జరుగుతుందో ఆరా తీస్తూనే సీరియస్ ఆదేశాలు ఇస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

మున్సిపాలిటీ సానిటేషన్‌లో సిబ్బంది ఎవరికి వారు యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. సానిటేషన్ విభాగానికి రెగ్యులర్ ఎంహెచ్‌వో లేకపోవడంతో నగరంలోని ఆరు జోన్‌లకు సంబంధించి సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు కింది స్థాయిలో ఉండే జవాన్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నగరంలోని జోన్–1 నాందేవ్‌వాడ, జోన్–2 గోల్‌హనుమాన్, జోన్–3 పెద్దబజార్, జోన్–4(ఎ) రాజీవ్‌గాంధీఆడిటోరియం, జోన్–4(బి) కంఠేశ్వర్, జోన్–5 అర్సపల్లిలున్నాయి. ఒక్కో జోన్ పరిధిలో సుమారు 220మందికిపైగా నగరంతా సుమారుగా 1200 వరకు విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో కొందరు రెగ్యులర్ ఉద్యోగులు ఉదయం జోన్ కార్యాలయాలకు వచ్చి, హాజరు వేసి ఇంటికి వెళుతున్న విషయం తెలిసిందే. ప్రతి జోన్‌లో దీంలో సుమారు 20మంది వరకు బదిలీ వర్కర్‌లతో పనులు చేయిస్తున్నారు. మరికొంతమంది నాయకుల ఇంట్లో ఉండి విధులకు డుమ్మా కొడుతున్నారు.

క్షేత్రస్థాయిలో పరిశీలన..

సానిటేషన్ విభాగంలో క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు మున్సిపల్ కమిషనర్ మంద మకరందు నేరుగా రంగంలోకి దిగారు. ప్రతినిత్యం ఆయా జోన్ పరిధిలోని ఒక్కో డివిజన్‌ను స్వయంగా సంబంధిత అధికారులతో తనిఖీలు చేపడుతున్నారు. ఆయా డివిజన్లల్లో పర్యటిస్తూ ఏం జరుగుతుందో ఆరా తీస్తున్నారు. చెత్త సేకరణ, మంచినీటి సరఫరా, తదితర వాటిపై పరిశీలన చేస్తున్నారు. మళ్లీ ప్రత్యేకంగా ఆయన అధికారులు, సిబ్బందితో సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. నిర్లక్ష్యంగా, ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నా సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తగిన చర్యలు తీసుకుంటున్నారు. దీంతో నగరంలో పారిశుధ్యం సమస్య తొలగనుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు..

నగరాన్ని మరింత అందంగా తీర్చి దిద్దడానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నాం. క్షేత్రస్థాయిలోకి వెళ్లి పనులను స్వయంగా పరిశీలన చేస్తున్నాం. ఆయా జోన్ పరిధిలోని డివిజన్లల్లో ఎలాంటి పరిస్థితి ఉందో తెలుసుకుంటున్నాం. ఎప్పటికప్పుడు అధికారులకు, సిబ్బందికి అవసరమైన ఆదేశాలు ఇస్తున్నాం. ఎవరైనా నిర్లక్ష్యం ఉంటే కచ్చితంగా చర్యలు ఉంటాయి.

– మంద మకరందు, మున్సిపల్ కమిషనర్, నిజామాబాద్

క్యాలెండర్ల ఆవిష్కరణ



నిజామాబాద్‌నాగారం: నగరంలో గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను డీఎంహెచ్‌వో సుదర్శనం ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పీవో వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతినిధులు రాజేందర్, ప్రవీణ్ రెడ్డి, రవిగౌడ్, దేవేందర్, మండోదరి కమల, సందీప్, విశాల, రాజయ్య, సురేష్ రెడ్డి రంజిత్, పాల్గొన్నారు.

జంగము సమాజం ఆధ్వర్యంలో..



ఖలీల్‌వాడి: బోధన్ పట్టణ జంగము సమాజం క్యాలెండర్‌ను గురువారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఆవిష్కరించారు. సమాజ ప్రముఖులు పురాణి అజయ్ కుమార్, రాజేందర్ అప్ప, నర్సంగప్ప, బాబాయ్ అప్ప, విట్టలప్ప, దిలీప్ కుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో..

నిజామాబాద్ అర్బన్: నగరంలోని శంకర్‌భవన్ పాఠశాలలో గురువారం టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఎంఈవో దర్పుపు అర్పంద్ ఆవిష్కరించారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, డీఈవో దుర్గాప్రసాద్, ఎంఈఓ రామారావు, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సురేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

తెయూలో..





తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం .యాదగిరి గురువారం వర్సిటీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పబ్లికేషన్ సెల్ డైరెక్టర్ మావురపు సత్యనారాయణ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్ ఆరతి, ప్రసన్న రాణి, ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) తెలంగాణ యూనివర్సిటీ బ్రాంచ్ క్యాలెండర్, డైరీని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి ఆవిష్కరించారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

నిజామాబాద్ అర్బన్: విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ అన్నారు. నగరంలోని శంకర్‌భవన్ పాఠశాలలో గురువారం ఆయన ఓఎన్‌జీసీ అందించిన స్కూల్ బ్యాగులను విద్యార్థులకు అందించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. నాణ్యమైన విద్యను విద్యార్థులు అభ్యసిస్తే మంచి భవిష్యత్తు ఏర్పాటు అవుతుందన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, డీఈవో దుర్గాప్రసాద్, ఎంఈవో రామారావు, హెచ్ఎం వాసుదేవరావు ఉపాధ్యాయులు సురేష్ పాల్గొన్నారు.

ఆలయానికి గంట వితరణ



నిజామాబాద్ సిటీ: నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట గల శ్రీ శుభం కరోతి కల్యాణ గణపతి ఆలయానికి గురువారం జిల్లా జడ్జి సునీత కుంచాల గంటను వితరణ చేశారు. ఈసందర్భంగా ఆలయంలో జడ్జి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో జడ్జి ఆలయాన్ని సందర్శించినప్పుడు ఆలయానికి గంటను వితరణ చేస్తానని మొక్కుకోగా, ఆ మొక్కును తీర్చుకున్నారు.

చెక్కుల పంపిణీ



నిజామాబాద్ రూరల్: మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన ఐదుగురికి ఎస్సీ కార్పొరేషన్ చెక్కులు మంజూరైనట్లు ఎంపీడీవో మల్లేష్ తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. సూపరింటెండెంట్ ప్రవీణ్‌రెడ్డి, మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

కాలనీ కమిటీ ఏర్పాటు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని విద్యానగర్ కాలనీ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా యామాద్రి భాస్కర్, ప్రధానకార్యదర్శిగా పృథ్వీరాజ్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా వి.రాము, భూమేశ్వర్, కోశాధికారిగా శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులుగా విద్యాసాగర్, గోవర్ధన్‌తోపాటు సభ్యులను ఎన్నుకున్నారు.

నేడు ఎంపీ అర్వింద్ రాక

సిరికొండ: మండలంలోని కొండాపూర్ గ్రామానికి ఎంపీ ధర్మపురి అర్వింద్ శుక్రవారం రానున్నట్లు బీజేపీ మండలాధ్యక్షుడు అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ఎంపీ పాల్గొంటారని ఆయన తెలిపారు. కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి, విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు గడ్కోల్‌కు ఎమ్మెల్యే..

సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామానికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి శుక్రవారం రానున్నట్లు డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు బాకారం రవి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ శివారులోని కప్పలవాగుపై రూ. 12కోట్లతో నిర్మించనున్న వంతెన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేస్తారని వారు తెలిపారు. అనంతరం గ్రామంలో నిర్వహించే బహిరంగ సభలో ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలిరావాలని ఆయన కోరారు.

నెలాఖరులోగా ఈకేవైసీ పూర్తిచేయాలి



ఆర్మూర్‌టౌన్: ఈనెల 31వ తేదీలోగా రేషన్ లబ్ధిదారులు ఈకేవైసీని పూర్తిచేయాలని తహసీల్దార్ శ్రీకాంత్ అన్నారు. పట్టణంలోని తహసీల్ కార్యాలయంలో గురువారం మండలంలోని రేషన్‌షాప్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 72శాతం ఈకేవైసీ పూర్తయ్యిందన్నారు. మిగిలిన వారు కూడా ఈకేవైసీని పూర్తి చే యాలన్నారు. రేషన్‌దుకాణాల వారీగా విలేజ్ కమిటీలు ఏర్పాటు చేసుకొని ప్రతినెలా స మావేశాలు నిర్వహించాలని, రేషన్ దుకాణా ల్లో సమయ పాలన పాటించాలన్నారు. మృతి చెందిన రేషన్ లబ్ధిదారుల వివరాలను అందజే యాలన్నారు. నాయబ్ తహసీల్దార్ విజయ్ కాంత్‌రావు, ఆర్ఐ అశోక్ సింగ్, జూనియర్ అసిస్టెంట్ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి



ధర్మారం(బి)లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మండవ వెంకటేశ్వరరావు



నగరంలో మాజీ ఎమ్మెల్యే అరికెల నర్సారెడ్డి..

డిచ్‌పల్లి/సిరికొండ/నిజామాబాద్ సిటీ/ఖలీల్‌వాడి/మోపాల్/నిజామాబాద్ అర్బన్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, దివంగత ఎన్టీ రామారావుకు టీడీపీ శ్రేణులు, అభిమానులు ఘన నివాళులు అర్పించారు. నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో గురువారం ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా ధర్మారం (బి) గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. అలాగే నగరంలో మాజీ ఎమ్మెల్యే అరికెల నర్సారెడ్డి, టీడీపీ, తెలుగు వెలుగు సమాఖ్య సభ్యులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. సిరికొండలో మాజీ సీఎం ఎన్టీఆర్, మాజీ మంత్రి మహిపాల్‌రెడ్డి వర్ధంతిని స్థానిక నాయకులు నిర్వహించారు. మోపాల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ సహారా, మహాలక్ష్మి బికెన్ సెంటర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. నాయకులు దేగాం యాదాగౌడ్, బండారి గంగాధర్, నర్సింలు గౌడ్, సురేష్, రాజారెడ్డి, సదానందరెడ్డి, రాములు, మోహన్ రెడ్డి, గంగారెడ్డి, నారాయణ, రాజన్న, ఎన్టీఆర్ అభిమానులు, కమ్మసంఘం నాయకులు ఉన్నారు.



నగరంలో తెలుగు వెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో..



నగరంలో టీడీపీ ఆధ్వర్యంలో..



మోపాల్‌లో రక్తదానం చేస్తున్న యువకులు

మహేశ్ కుమార్ గౌడ్‌కు సన్మానం





టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న జిల్లా కాంగ్రెస్ నేతలు



కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులను కలిసిన ఎన్ఎస్‌యూఐ నాయకులు

ఖలీల్‌వాడి/డిచ్‌పల్లి: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్‌ను జిల్లా కాంగ్రెస్ నాయకులు గురువారం హైదరాబాద్‌లో సన్మానించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా మహేష్ కుమార్ గౌడ్‌ను పార్టీ అధిష్టానం నిలబెట్టడంతో వారు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్, జిల్లా డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందన్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకులు అన్వేష్ రెడ్డి, డీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అంతిరెడ్డి రాజారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, మాజీ కార్పొరేటర్ సాయిలు, టీపీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, అప్పు తాపూర్ గంగాధర్, నవీన్‌గౌడ్, దర్పాగౌడ్, వాసుబాబు, భోజన్న, దయాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

నిజామాబాద్‌అర్బన్: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ నామినేషన్ వేసిన మహేశ్ కుమార్‌గౌడ్, బల్మూరి వెంకట్‌లను గురువారం జిల్లా ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వేణురాజ్ కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు విజయ్ పటేల్, నిఖిల్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, శివ, అప్సర్ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	40	గాజరగడ్డ	45	60
బెండకాయ	60	90	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	50	80	దోసకాయ	25	50
దొండకాయ	45	60	ఆలుగడ్డ	16	30
చిక్కుడుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	ఉల్లిగడ్డ	25	50
పాలకూర	10	20	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	40	60	చిక్కుడుకాయ	35	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలో)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	63,600	వెండి (కిలో)	75,400
22 క్యారెట్స్	58,645		

– నిజామాబాద్ బిజినెస్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా షిషయన్)

- స్క్రీన్–1 గుంటూరుకారం–7.40, నా సామిరంగ – 1.35, 4.35, 10.45
- స్క్రీన్–2 గుంటూరుకారం (తెలుగు) – 10.25, 4.20, 10.30, సైంధవ్ (తెలుగు) – 1.30, 7.30
- స్క్రీన్–3 హనుమాన్(తెలుగు) – 10.30, 1.30, 4.30, 7.35, 10.35

వీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్–1 హనుమాన్–9.40, 1.00, 4.20, 7.40, 11.00
- స్క్రీన్–2 హనుమాన్(తెలుగు)–12.00, 6.40, 10.00, గుంటూరుకారం – 3.20
- స్క్రీన్–3 గుంటూరుకారం(తెలుగు)–11.40, 6.20, 9.40, హనుమాన్(హిందీ)–3.00
- స్క్రీన్–4 నా సామిరంగ (తెలుగు)–12.40, 6.50, 10.00, సైంధవ్ (తెలుగు) – 3.50

- దేవి హనుమాన్(తెలుగు)
- నటరాజ్ నా సామిరంగ(తెలుగు)
- లలితామహల్ గుంటూరు కారం(తెలుగు)
- విజయ్ సైంధవ్(తెలుగు)

సంక్షిప్తం

మార్కెట్‌లోకి కొత్త 'క్రెటా' విడుదల



నిజామాబాద్ సిటీ: హ్యుండాయ్ కంపెనీకి చెందిన కొత్త క్రెటా కారు గురువారం మార్కెట్‌లోకి విడుదల అయ్యింది. నగరంలోని హ్యుండాయ్ షోరూంలో గురువారం షోరూం మేనేజింగ్ డైరెక్టర్ నల్ల దినేశ్ రెడ్డి కారును విడుదల చేశారు. దినేష్‌రెడ్డి మాట్లాడుతూ.. కారు ధర రూ. 10లక్షల 99వేల నుంచి రూ. 19లక్షల 99వేల వరకు ఉందన్నారు. మొదటి కారును గొట్టుముక్కల గ్రామానికి చెందిన మేకల ప్రవీణ్ యాదవ్ కొనుగోలు చేయగా, ఆయనకు కారు తాళాన్ని దినేశ్‌రెడ్డి అందజేశారు. షోరూం మేనేజర్ వినోద్, నితిన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నిజామాబాద్‌నాగారం: కోటగల్లీకి చెందిన నిరుపేదైన లింబాద్రి రవి ఐదేళ్ల క్రితం జరిగిన ఓ ప్రమాదంతో కోమాలోకి వెళ్లాడు. ప్రస్తుతం ఆతడికి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈక్రమంలో బాధిత కుటుంబానికి గురువారం శ్రీలక్ష్మీఆర్యవైశ్య సేవా సమితి సభ్యులు రూ.6వేల నగదును అందజేశారు. సమితి అధ్యక్షుడు వంగల రమణాచారి, కోశాధికారి భూషణ్‌రావు, లక్ష్మన్, రవీందర్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నిజామాబాద్ రూరల్(జక్రాన్‌పల్లి): జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ సూర్య సురేష్ (బబ్లు) మాతృమూర్తి నర్సుబాయి బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో గురువారం నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్ రావులు పాల్గొన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

జేసీఐ ప్రెసిడెంట్‌కు అభినందన



నిజామాబాద్‌నాగారం: జూనియర్ ఛాంబర్ ఆఫ్ ఇందూర్ ప్రెసిడెంట్‌గా కాంచిపురం మనోజ్ కుమార్ ఎంపికయ్యారు. దీంతో గురువారం ఆయన నగరంలోని జిల్లా జడ్జి సునీత కుంచాలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మనోజ్‌ను జడ్జి సన్మానించి అభినందించారు.